# శాస్త్రీయ అన్వేషణలో.....

- నరిసెట్టి ఇన్నయ్య



## మనదేశంలో పునర్వికాసం రాదా?

(రాజారామ్మోహన రాయ్ నుండి ఎమ్.ఎన్.రాయ్ వరకు పుస్తకం సవరణలతో పునర్ముద్రింపబడినది)

Vol - I

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | భారతదేశంలో పునర్వికాసం– 1<br>డిరోజియో ఉజ్వల ఆరంభం | 7 |
| *2.* | *పునర్వికాస పరిణామం హైందవం – 2*<br>రాజా రామమోహనరాయ్ – బ్రహ్మసమాజం | 12 |
| *3.* | *భారతదేశంలో పునర్వికాసం– 3*<br>రామకృష్ణ పరమహంస | 22 |
| 4. | వివేకానంద – రామకృష్ణ మిషన్ | 30 |
| 5. | దయానందుడు – ఆర్యసమాజం | 41 |
| 6. | అనిబిసెంట్ – దివ్యజ్ఞాన సమాజం | 50 |
| 7. | మహారాష్ట్రలో పునర్వికాస ఛాయలు | 58 |
| 8. | హిందువులు మళ్ళీ పునర్వికాసం ఆరంభించాలి | 64 |
| 9. | పునర్వికాసం – ముస్లింలు – 3 | 71 |
| 10. | పునర్వికాసం – క్రైస్తవం – 4 | 84 |
| 11. | పునర్వికాసం – సిక్కుల అవరోధం – 5 | 93 |
| 12. | కొందరు జాతీయ నాయకులు పునర్వికాసం ధోరణులు – 6<br>లోకమాన్య తిలక్ – వీరహైందవం – పునర్వికాసం | 96 |
| 13. | సుభాస్ చంద్రబోసు | |
| 14. | విప్లవ రాజకీయాలు పునర్వికాసం | 101 |
| 15. | మహాత్మగాంధి | |
| 16. | మత రాజకీయాలు పునర్వికాసం | 132 |
| 17. | అంబేద్కర్ – బౌద్ధం – పునర్వికాసం | 145 |
| 18. | జవహర్‌లాల్ నెహ్రూ – పునర్వికాసం | 150 |
| 19. | అరవిందఘోష్ – ఆధ్యాత్మికత – పునర్వికాసం | 163 |
| 20. | రాజకీయ ఉద్యమాలు – పునర్వికాసం – 7<br>కమ్యూనిస్టు ఉద్యమం – పునర్వికాసం | 173 |
| 21. | సోషలిస్టు ఉద్యమం – పునర్వికాసం | 185 |
| 22. | పునర్వికాసం కావాలి – 8 | 195 |
| 23. | రాయ్ కోరిన పునర్వికాసం ఎలాంటిది ? | 198 |

## భారతదేశంలో పునర్వికాసం- 1

# డిరోజియో ఉజ్వల ఆరంభం

భారతదేశంలో పునర్వికాసం 19వ శతాబ్దం ఆరంభంలో మొదలయింది. మానవ హక్కులకు, విలువలకూ, వ్యతిరేకంగావున్న మత ఆచారాలూ, సంప్రదాయాలూ పరిశీలించి ప్రశ్నించటం ప్రారంభమైంది. మత గ్రంథాల ఆధారంతో కొందరు ఆచారలను సంస్కరించాలని తలపెట్టగా, మరికొందరు తృణీకరించాలన్నారు. మొత్తం మీద సమాజంలో ఉన్న దోషాలను ఉభయులూ గుర్తించారు, మార్పు కోరారు. పాత పద్ధతులను గ్రుడ్డిగా అనుసరించరాదనే ధోరణి వ్యక్తమైంది. ఇది దేశంలో పునర్వికాసానికి నాంది. బెంగాల్, బొంబాయిలలో ఈ ఆలోచన మొదలైంది. అప్పట్లో ఆంగ్లేయులు పాలిస్తున్న భారతదేశానికి కలకత్తా రాజధాని. ఇంగ్లీషు విద్య కొత్తగా ప్రారంభించగా చదువుకున్నవారి సంఖ్య వేళ్ళపై లెక్కించటానికి వీలుగా ఉండేది. కలకత్తా జనాభా 2.5 లక్షలున్న రోజులలో కొత్తగా ఇంగ్లీషు బోధనాభాషగా హిందూ కళాశాలను 1817లో ప్రారంభించారు. రామ మోహన్ రాయ్ కలకత్తా వచ్చి ఆత్మీయ సభ స్థాపించి చర్చలు కొనసాగించిన రోజులవి. బెంగాల్ సంపన్న కుటుంబీకులు కలకత్తాలో 1817లో కొందరు యూరోపియన్లుతో కలసి హిందూ కళాశాల స్థాపించారు. భారత పునర్వికాసానికి ఈ కళాశాల ఎంతో తోడ్పడింది. బహుశ ఈ కృషికి శ్రీకారం చుట్టిన వ్యక్తిగా హెన్రీ లూయీ ఎవియన్ డిరోజియోను పేర్కొనవచ్చు.

డిరోజియో 1809 ఏప్రిల్ 19న కలకత్తాలో పుట్టాడు. తండ్రి ఫ్రాన్సిస్ డిరోజియో. ఇతడు చీఫ్ ఆకౌంటెంట్‌గా జేమ్స్‌స్కాట్ కంపెనీలో పనిచేస్తూ ఉండేవాడు. తల్లి సోఫియా జాన్సన్. 1806 లో వీరి వివాహం జరిగింది. డిరోజియో పుట్టిన 6 సం॥లకే 1815లో తల్లి చనిపోయింది. తండ్రి మరొక వివాహం చేసుకున్నాడు. సవతి తల్లి అన్నామేరియా రివర్స్ డిరోజియోను బాగా చూచుకున్నది. 1851లో ఆమె చనిపోయింది. 1809 ఆగష్టు 12న కలకత్తా సెంట్‌జాన్స్ చర్చిలో హెన్రీ డిరోజియో బాప్టిజం జరిగింది. డిరోజియో డ్రమండ్ అకాడమీలో చేరి పాఠశాల విద్య నభ్యసించాడు. డేవిడ్ డ్రమండ్ (1757-1843) కవి, తత్వచింతన కలవాడు. 1813 లో ఇండియాకు వచ్చి అకాడమీని

స్థాపించి చాలా మందికి విద్యారంగంలో బీజాంకురాలు ఏర్పడటానికి తోడ్పడాడు. ఈ స్కూలులో కవిత్వం, నాటకరంగాల గురించి ప్రత్యేక కృషి జరిగింది. పాఠశాలలో ఉండగానే డిరోజియో ఇంగ్లీషులో కవితలల్లాడు. ప్రతిభాశాలి అనిపించుకున్నాడు. ఐతే విద్యాభ్యాసం పూర్తికాకుండానే 14వ ఏట పాఠశాల వదలి తండ్రి పనిచేస్తున్న మర్కంటైల్ సంస్థలో రెండేళ్ళు ఉద్యోగం చేసి తరువాత భాగల్‌పూర్ లోని తారాపూర్ నీలిమందు కంపెనీలో చేరాడు. ఉద్యోగం చేస్తున్నా నిర్విరామంగా కవితలు వ్రాస్తూనే ఉండేవాడు. ది ఇండియా గజెట్‌లో సబ్ ఎడిటర్‌గా ఉద్యోగంలో చేరే నిమిత్తం 1826లో కలకత్తా చేరు కున్నాడు. డా॥ జాన్‌గ్రాట్ కారణంగా ఈ ఉద్యోగం లభించింది. 1826 నవంబరులో నెలకు 150 రూ. జీతంతో కలకత్తాలోని హిందూ కళాశాలలో టీచరుగా చేరాడు. అప్పటికే తన మొదటి కవిత సంపుటిని డా॥ గ్రాంట్‌కు అంకితం ఇచ్చాడు. కవిగా, రచయితగా రూపొందుతున్న డిరోజియో ఇంగ్లీషు పాఠకలోకంలో గుర్తింపు పొందనారంభిచాడు. కలకత్తా మాగజైన్, బెంగాల్ మాన్యువల్, కెలడోస్కోప్, హేస్పెరస్, కలకటా లిటరరీ హజెట్ వంటి పత్రికలలో తన కవితలూ, రచనలూ ప్రకటించాడు. సతీ సహగమన నిషేధాన్ని ఆహ్వానించాడు. గ్రీస్ విమోదనను శ్లాఘించాడు.

హిందూ కళాశాలలో డిరోజియో కొత్త పద్ధతిలో చరిత్రను బోధించాడు. ప్రశ్నించి తెలుసుకోవడం, వైజ్ఞానికంగా పరిశీలించటం అతడి ఆయుధలుగా ఉండేవి. కాంట్ తత్వంపై తీవ్రవిమర్శచేస్తూ రచన సాగించాడు. పాశ్చాత్య ఆలోచనా ధోరణిలో విద్యార్థులు పయనించటానికి వీలుగా కృషి చేశాడు. ఇది హిందూ కళాశాల విద్యార్థులను ఆకట్టుకున్నది. కళాశాలలో ప్రథమ చర్చావేదికను ప్రారంభించారు. సంప్రదాయాలనూ,ఆచారాలనూ పట్టించుకోకుండా తిరుగుబాటు ధోరణి వ్యక్త పరచారు. డిరోజియో ఇంట్లోకూడా చర్చలు కొనసాగాయి.హిందూమతంలోని జుగుప్సాకరమైన అనేక ఆచారాలను వీరు నిరసించారు. సత్యాన్వేషణ ఒక్కటే వారికి లక్ష్యంగా కనిపించింది. 1828లో అకడమిక్ అసోసియేషన్ ప్రారంభించి యథేచ్ఛగా చర్చలు చేశారు. వారంతంలో చర్చలు జరిపేవారు. అప్పట్లో కళాశాల విద్యార్థుల సంఖ్య కేవలం వందల్లోనే ఉన్నది. 1830 ఫిబ్రవరిలో ఎథీనీయం అనే పత్రికను కూడా హిందూ కళాశాల విద్యార్థులు ప్రారంభించి 2 సంచికలు వెలువరించారు. ఇందులో స్త్రీవిద్య, న్యాయాన్ని అందించటంలో అధిక వ్యయం లేకుండా చూడటం, మూఢనమ్మకాలపై విమర్శ సాగించారు. డా॥ హెచ్. హెచ్. విల్సన్ కళాశాల అధిపతిగా ఆ పత్రికను

## పునర్వికాస పరిణామం హైందవం - 2

# రాజా రామమోహనరాయ్ - బ్రహ్మసమాజం

### సగం సంస్కరణ - సగం పునర్వికాసం

దేశంలో పునర్వికాసానికి డిరోజియో నాంది పలికితే, హిందూ పునర్వికాసానికి "రాజా" రామమోహనరాయ్ శ్రీకారం చుట్టారు. వాస్తవంగా అంచనా వేస్తే రామమోహన్‌రాయ్ సంస్కరణ వాదానికి దేశంలో పితామహుడంటే సరిగా వుంటుంది. తన ఏకేశ్వరవాదానికి అనుకూలంగా వుండే ఉపనిషత్ రచనలను ఇంగ్లీషులోకి అనువదించి, ఒకే శక్తి వున్నదనే వాదం బలంగా వున్న ప్రమాణ రచనల్ని వదిలేయడం గమనార్హం. ప్రమాణ గ్రంథాల్ని అనువాదాలతో యిలా మార్చేయడం సంస్కర్తలందరూ భారతదేశంలో చేసిన పనే.

42 సంవత్సరాలకే బ్రిటిష్‌వారి కొలువు చాలించి ప్రజాసేవకు ఉద్యమించిన రామ్‌మోహన్ కలకత్తా చేరారు. అంతవరకూ ఆయన జిల్లాలలో వివిధ ఉద్యోగాలు నిర్వహించి, సాహిత్య, మతరంగాలలో కృషిచేశారు. నాడు కలకత్తా భారదేశ రాజధాని. వివిధ మేధో రంగాలలో కలకత్తా అప్పుడే స్పందిస్తున్నది.

చదువుకుంటున్న కొద్దిమంది మధ్యతరగతి, ఉన్నతవర్గ విద్యార్థులలో కొందరు హిందూ ఆచారాలను, మూఢ నమ్మకాలను ప్రశ్నించారు. పాశ్చాత్య చింతనాపరుల గ్రంథాలు చదివి ప్రభావితులైన విద్యార్థులు హిందూ మతాన్ని ప్రశ్నించారు. క్రైస్తవమత ప్రచారకుల మద్దతుకూడా వీరికి లభించింది. ఇందుకు భిన్నంగా హిందూమతాన్ని రక్షించాలని మరికొందరు పూనుకున్నారు. అలాంటి సమయంలో, 1815 లో రామమోహన్ కలకత్తా చేరుకున్నారు. ఆయన వహించిన కీలకపాత్ర దృష్ట్యా కొంత పూర్వాపరం తెలుసుకోవడం అవసరం.

బెంగాల్‌లోని ముర్షీదాబాద్ జిల్లా సంక్షగ్రామానికి చెందిన పురోహిత కుటుంబానికి సంబంధించిన రామమోహన్ పూర్వీకులు, పాలకుల నుండి "రాయ్" బిరుదు స్వీకరించారు. ఉత్తరోత్తరా "రాయ్" కూడా పేరులో భాగంగా మారిపోయింది. రామమోహన్‌కు తండ్రినుండి స్థిరాస్తితో బాటు ధనం కూడా లభించింది. 1796లోనే

తండ్రినుండి భాగం పంచుకొన్న రామమోహన్, కలకత్తాలో వడ్డీవ్యాపారం మొదలెట్టాడు. ఈస్ట్ ఇండియా కంపెనీ ఉద్యోగులకు అప్పులుపెట్టి, వడ్డీలతో రామమోహన్ బాగా ధనార్జన చేశాడు.

రామమోహన్ 1803 లోనే కంపెనీ ఉద్యోగం చేశాడు. కాశీలో నెలకు 100 రూపాయలతో కొలువులో చేరిన రామమోహన్, దివాన్‌గా డిగ్‌బీ అనే అధికారి క్రింద సేవలు చేశాడు. రంగపూర్‌లో ఉద్యోగం చేస్తూ, దివాన్‌గా పలుకుబడి సంపాదించిన రామోమోహన్, వడ్డీ వ్యాపారం మరో వైపు కొనసాగించారు. 1805 నుండి 1815 వరకూ దివాన్ పదవి నిర్వహించాడు. అలా సంపాదించిన ధనంతో స్థిరాస్తులు కొనేశాడు. అనేక చోట్ల ఇళ్ళు నిర్మించాడు. క్రమేణా రామమోహన్ జమీందారయ్యాడు. కొన్ని సందర్భాలలో కోర్టు సలహాలలోనూ రామమోహన్ చిక్కుకొని జరిమానాలు చెల్లించారు. తన జమీందారీలో అణచివేత చర్యలు సాగించాండు. ఇది ఆనాడు అందరు జమీందార్లు చేసినపనే. ఒక కేసులో 2092 రూపాయలు జరిమానా చెల్లించాడు. జమీందారుగా రామమోహన్ తమ హక్కులకై పోరాడాడు కూడా. బ్రిటిష్ అధికారులకు దరఖాస్తులు పెట్టి, జమీందార్ల హక్కుల రక్షణార్ధం రామమోహన్ కృషి సలిపాడు. ఇంగ్లండ్ వరకూ వెళ్ళి తమ హక్కుల నిమిత్తం నిర్విరామ కృషి చేశాడు. పత్రికలలో రచనలు సాగించాడు. ఆనాడు యూరోప్ వారు గంజాయి పండిస్తుండగా వారిని కూడా రామమోహన్ వెనకేసుకొచ్చి, దేశీయుల అణచివేతను పట్టించుకోలేదు. జమీందార్లు, భూస్వాములు నల్లవారైనా, తెల్లవారైనా ఒక వర్గంగా కలసికట్టుగా వుండడం గమనార్హం. బ్రిటిష్ వ్యాపారులను ఇండియాలో యధేచ్ఛగా వ్యాపారం చేసుకోనివ్వాలని కూడా రామమోహన్ పోరాడాడు. జమీందార్ల సంఘంలో ఆయన సంయుక్త కోశాధికారిగా ప్రముఖపాత్ర నిర్వహించాడు.

1830లో రామమోహన్. ఇంగ్లడ్ వెళ్ళింది కూడా మొగల్‌చక్రవర్తికి భరణం పెంమని కోరడానికే. రాయబారిగా రామమోహన్‌కు ఉచిత స్థానం లభించే నిమిత్తం "రాజా" అనే బిరుదును ప్రసాదించారు. ఢిల్లీ నుండి రాజముద్రతో లభించిన యీ బిరుదు స్వీకరించి రామమోహన్ ఇంగ్లండ్ వెళ్ళాడు. బ్రిటిష్‌వారు 'రాజా'ను గుర్తించలేదు. అప్పుడు తెలివిగా రామమోహన్, తాను ఒక పౌరుడుగా ఇంగ్లండ్ వెళతానని సతీసహగమనానికి వ్యతిరేకంగా ప్రభుత్వం తెచ్చిన నిషేధచట్టాన్ని సమర్థిస్తానని పేర్కొన్నారు. ఆ విధంగా పాస్‌పోర్టు పొందిన రామమోహన్ ఇంగ్లండ్ వెళ్ళి మళ్ళీ

భారతదేశంలో పునర్వికాసం- 3

# రామకృష్ణ పరమహంస

## పునర్వికాసానికి గండి

నన్ను పిచ్చివాడిని చెయ్యితల్లీ, అని రామకృష్ణ పరమహంస తరచు ప్రార్థింస్తుండేవాడు. 17వ శతాబ్దంలో రామప్రసాద్ అనే యోగి యిలానే అంటుండేవాడు. ఆ మాటలనే రామకృష్ణ ఉచ్ఛరించేవాడు.

చిన్నప్పుడు మూర్ఛలతో బాధపడిన రామకృష్ణ, చివరిదశలో కేన్సర్‌తో తీసుకొని చనిపోయాడు. అలాంటి వ్యక్తి బెంగాల్‌లో సమకాలీన మేదావులను కొందరిని ఆకర్షించాడు. ఆయన ప్రభావాన్ని పరిశీలించే ముందు కొద్దిగా జీవిత విశేషాలను పరిశీలిద్దాం.

రామకృష్ణపరమహంసకు తల్లిదండ్రులు పెట్టినపేరు గదాధర్ చటోపాధ్యాయ. పురోహిత కుటుంబంలో పుట్టాడు ప్రాథమిక విద్యను అభ్యసించాడు. పౌరోహిత్యానికి కావలసిన చదువు ఇంటా, బయటా నేర్చాడు. అంతకు మించి పై చదువులు నేర్వలేదు. ఎనిమిది సంవత్సరాల ప్రాయంలోనే గదాధర్ తండ్రిని కోల్పోయాడు. అసలే పేద పురోహిత కుటుంబంలో జీవనాధారానికి మూలమైన వ్యక్తి చనిపోవడంతో భుక్తి గడవడం కష్టమైపోయింది. గదాధర్ మానసిక రుగ్మత అప్పుడే ఆరంభమైంది. ఆర్థిక దౌర్భాగ్యస్థితి, గృహపరిస్థితి దారుణంకాగా, గదాధర్ దిగజారిపోయాడు. దిక్కుతోచని గదాధర్, అయెమయంగా శ్మశానాల్లో, తోటల్లో తిరుగుతుండేవాడు. బర్ద్వాన్ నుండి నీలాచలం వెళ్ళేదారిలో గదాధర్ గ్రామం వున్నది. సాధువులు ఎప్పుడూ అటు వెడుతుండేవారు. ఆ విధంగా గదాధర్ వారిని చూస్తూ, కలుస్తుండేవాడు. అతడి తల్లి చంద్రమణి కుమారుడి గురించి భయపడుతుండేది. సాధవుల వెంటబడి పారిపోతాడేమో అనుకునేది. గదాధర్ తరచు మూర్ఛలతో పడిపోతుండేవాడు. పల్లెటూళ్ళో చదువూ సంధ్యలు లేక ఆదునిక వైద్య సౌకర్యాలు తెలియక మూర్ఛల్ని దైవాంశగా బావించేవారు. గదాధర్‌కు దయ్యం పట్టిందని కొందరు, పరమభక్తుడని మరికొందరూ మూర్ఛలకు వ్యాఖ్యానాలు చెప్పారు. ఆయన బాల్య జీవితం అలా ఆరంభమైంది. కొందరు బంధుమిత్రులు చూచి గదాధర్‌కు

వాయురోగం పూనిందన్నారు. గ్రామంలో బడికి వెడుతున్న గదాధర్‌కు మూర్ఛల రోగ అడ్డురాగా, చదువుకు స్వస్తి పలికించారు. గదాధర్ తండ్రి దేరేపూర్ అనే గ్రామానికి చెందినవాడైనా, స్థానిక జమిందారు బాధలకు తట్టుకోలేక కమర్‌పుకర్ గ్రామానికి తరలి వచ్చాడు. అందువల్ల గదాధర్ పూర్వీకుల గురించి పూర్తి వివరాలు తెలియకుండా పోయాయి.

కాని, అందిన వివారాలను బట్టి, గదాధర్ కుటుంబంలో కొందరు మూర్ఛరోగంతో బాధపడ్డారు, గదాధర్ తల్లిదండ్రులకు తరచు దివ్యదర్శనాలు కలిగేవన్నారు. అతడి సోదరి కాత్యాయని పూనకంతో బాధలకు లోనయ్యేది. గదాధర్ మేనత్త రాంశీలకు మూర్ఛలు వస్తుంటే, శీతలదేవి పూనిందని భాష్యం చెప్పారు. గదాధర్ కుటుంబంలో మూర్ఛరోగాలు వంశ పారంపర్యంగా వుండగా, గదాధర్‌కు ఆ లక్షణాలు సంక్రమించాయి. మనదేశంలో మానసిక రోగాలకు సరైన చికిత్సలేదు. ప్రతి విలక్షణానికి మతపరంగా వ్యాఖ్యానం చెప్పడం ఆనవాయితీ అయింది. 19వ శతాబ్దంలో గదాధర్ లక్షణాలను చిత్రవిచిత్రంగా పేర్కొనడంలో ఆశ్చర్యంలేదు. ఇప్పటికీ పూనకాలకు, మూర్ఛలకు, మానసిక రుగ్మతలకు విపరీత వ్యాఖ్యానాలు చేస్తున్నారు. మతం వాటిని బాగా ఉపయోగించుకుంటున్నది. రోగితీసుకొని, కృంగి కృశించి, చనిపోతున్నా అదంతా దైవత్వ లక్షణంగా మతం చిత్రిస్తుంటే చూస్తూ, పూజిస్తూ, అభినందిస్తూ, భజనచేసే వారూ వున్నంతకాలం యీ దివ్యత్వ లక్షణాలకు తిరుగులేదు.

గదాధర్‌కు చిన్నప్పటినుండి విపరీతమైన లైంగిక ఆసక్తి వుండేది. గ్రామంలో స్త్రీలకు ప్రత్యేకంగా వున్న స్నానాల ఘాట్‌కు వెళ్ళి స్నానం చేసేవాడు. ఆడవాళ్ళు అభ్యంతరపెడితే, చాటుమాటుగా స్నానంచేసే స్త్రీలను చూచేవాడు. ఈ విషయం తెలిసి అతడి తల్లి చావబాదింది. చిన్నప్పటి నుండి గదాధర్ కబుర్లు చెప్పుకునే స్త్రీలమధ్య గడపడం, లైంగికఆసక్తి కనపరచడం విపరీతంగా వున్నట్లు అనేక సంఘటనలు, ఉదాహరణలు తెలుపుతున్నాయి.

తండ్రి చనిపోయిన తరువాత గదాధర్ తన అన్న వుంటున్న దక్షిణేశ్వరం వచ్చాడు. అక్కడకు తరచు సాధువులు వచ్చేవారు. గదాధర్ మళ్ళీ సాధువుల సాంగత్యంలో నిరంతర ప్రభావానికి గురైనాడు. వారి మాటలు విని ఉపవాసాలు, అభ్యాసాలకు పూనుకున్నాడు. గదాధర్ ఒకవైపున బ్రహ్మచర్యాన్ని, మరోవైపున కఠోర ఉపవాసాలను ఆచరించాడు.

# వివేకానంద - రామకృష్ణ మిషన్

కలకత్తాలో ఒక క్షత్రియ కుటుంబంలో 1863 జనవరి 12న పుట్టిన నరేంద్రనాథ్ దత్త పుష్టిగా వుంటూ, బి.ఎ. వరకూ చదివాడు. బ్రహ్మసమాజంలో వుండేవాడు. కుటుంబంలో ఇతడే పెద్దకుమారుడు. ఇంటర్ చదువుతున్నప్పుడే రామకృష్ణ పరమహంస గురించి విన్నాడు. స్నేహితులతో కలసి అప్పుడప్పుడూ దక్షిణేశ్వరం వెళ్ళి పరమహంసను చూచి వస్తుండేవాడు. ఇతడి పట్ల ఆకర్షితుడైన రామకృష్ణ కొన్నాళ్ళు నరేంద్ర రాకుంటే తానే వెళ్ళి రాంతనూబోస్ వీధిలో వుండే యింట్లో అతడిని కలుస్తుండేవాడు. నరేంద్రనాథ్‌కు తల్లిదండ్రులు పెళ్ళిసంబంధాలు వెతుకుతున్నారని తెలిసి, రామకృష్ణ అప్రయత్నాలు వద్దని, బ్రహ్మచర్యం మంచిదని నరేంద్రకు ఉపదేశం చేసేవాడు. ఒక సంబంధం యించుమించు కుదిరి, కొన్ని వివరాల విషయంలో జాప్యం అయింది. అలాంటి తరుణంలో నరేంద్ర తండ్రి మరణించాడు. కుటుంబాన్ని పోషించ వలసిన బాధ్యతమీద పడగా కొన్నాళ్ళు దక్షిణేశ్వరం సంగతి మరచిపోయి, ఉద్యోగ అన్వేషణ చేశాడు. కాని వెంటనే ఏదీ లభించలేదు. ఆకలి, అవసరం వెంటాడగా, రామకృష్ణను ఆశ్రయించాడు. కాళీ మాతను ప్రార్ధించమన్నాడు గురువు. ఆకలితో వున్న వాడికి ప్రార్ధనలు పనిచేయవని నరేంద్రకు అనుభవం అయింది. మళ్ళీ రామకృష్ణ వద్దకు వెళ్ళాడు. అలాంటి అవసరంలో రామకృష్ణ ఆదుకొని కడుపునిండా అన్నం పెట్టి, మంచిమాటలు చెప్పి, ఆశ్రయం యిచ్చి తన మఠంలో వుండమన్నాడు. ఉద్యోగం దొరకక, ఆకలి దప్పులతో తిరిగి విసిగి వేసారిన నరేంద్రకు మార్గాంతరం మరొకటి కనిపించలేదు. కనుక రామకృష్ణతోబాటు ఆశ్రమంలో వుండిపోయాడు. భోజనానికి, ఆశ్రయానికి, కట్టుబట్టలకు లోటులేదు.

మనదేశంలో అనాదిగా సన్యాసులు అయినవారు ఈ విధంగా సంసార బాధ్యతలకు దూరంగా జరిగిన వారే, సమాజం, తోటివారు, కుటుంబంపట్ల వారికి ఏలాంటి బాధ్యత, బరువులేదు. అడిగేవారులేరు. పైగా కాషాయానికి గౌరవం, ఆదరణ కూడా లభిస్తుంది. మర్యాదగా అడిగి అన్నవస్త్రాలు పుచ్చుకోవచ్చు. ఇచ్చిన వారిని దీవించవచ్చు. అడుక్కోవటం చట్ట ప్రకారం నిషేధించినా, అది సన్యాసుల్ని ఏమీ

చేయలేదు. ఆశ్రమాలలో వున్నవారి కార్యకలాపాలు బయటవారు పరిశీలించ వీల్లేదు. వేదకాలం నుండి వస్తున్న సన్యాసి సంప్రదాయం నేటికి నిర్విఘ్నంగా కొనసాగుతున్నది. జనాభా లెక్కలలో సన్యాసుల వివరాలు చేర్చినట్లు లేదు. కాని అలా చేర్చడం అవసరం. సమాజానికి భారంగా పరిణమించిన యీ సన్యాసి వ్యవస్థను మన ప్రజలే పోషిస్తున్నారు. సన్యాసి గావడానికి లైసెన్స్, అనుమతి అక్కరలేదు, ఖర్చులేదు. ఎవరికీ సంజాయిషి చెప్పనక్కరలేదు. అప్పులు, సంసారభారం నుండి పారిపోవడానికి ఇదొక మార్గంగా ఏనాటి నుండో వస్తున్నది. అయితే ఇదొక ఉత్తమ మార్గంగా సిద్ధాంతీకరించి నందున, యీ వ్యవస్థను ప్రశ్నించడానికి భయపడుతున్నారు.

రామకృష్ణ పరమహంసను 1881 లో తొలిసారి కలసిన నరేంద్రనాథ్ ఐదేళ్ళపాటు ఆయనతో సన్నిహితంగా వున్నాడు. 1886 లో రామకృష్ణ గొంతు కేన్సరుతో చనిపోయాడు. అంతకుముందే తన వారసుడుగా నరేంద్రనాథ్ ఎంపికచేశాడు. బలరాం బసు అనే జమిందారు చాలా ధనాన్ని రామకృష్ణ నిమిత్తం వెచ్చించాడు. మధురబాబు కూడా కొంతకాలం ఖర్చు పెట్టాడు. కలకత్తాలో అలంబజారులో బలరాం జమిందారు ఇల్లు రామకృష్ణ భక్తులకు కూడలిగా వుండేది. రామకృష్ణ మరణాంతరం అతడి భార్య శారదాదేవికి కాశ్మీర్‌ప్రధాని నీలాంబర్ ముఖోపాధ్యాయ ఆశ్రమ మిచ్చాడు. రామకృష్ణుడి నిమిత్తం ఖర్చుచేసిన మరో జమీందారు సురేంద్ర మిత్ర. బలరాం, సురేంద్ర అనే జమీందార్లు చనిపోయిన తరువాత రామకృష్ణ మఠానికి ఆదాయం పోయింది. రామకృష్ణ శిష్యులు బిచ్చమెత్తే ప్రయత్నాలు చేశారు. ఇందులో నరేంద్రనాథ్ నాయకత్వం వహించారు. రామకృష్ణ వలన సన్యసత్వం స్వీకరించిన నరేంద్రనాథ్ పేరు వివేకానందగా మారింది. సన్యాసిగా మారిన వ్యక్తి తనయిల్లు, కుటుంబం, పూర్వదశ విస్మరించాలి. కొత్త అవతారంలో పాతను పూర్తిగా విసర్జించాలి. కాని వివేకానంద అందుకు భిన్నంగా తన కుటుంబాన్ని మరచిపోలేదు. యువకుడుగా పేదరికం చూచిన నరేంద్రనాథ్‌కు సన్యాసిగా రామకృష్ణ మఠం ఆస్తిపాస్తులపై హక్కు లభించింది.

వివేకానంద తల్లి తరచు కుమారుని వద్దకు వచ్చి కుటుంబ వ్యవహారాలు సంప్రదిస్తుండేది. అత్తకు కుటుంబానికి వచ్చిన ఆస్తిపాస్తుల కలహంలో కోర్టుకెక్కగా, సన్యాసిగా వివేకానందుడు వెళ్ళి వ్యవహారాలు చూస్తుండేవాడు. కెత్రి మహారాజాకు వివేకానందపట్ల ప్రత్యేకాసక్తి ఏర్పడింది. అతడు వివేకానంద తల్లికి, సోదరులకు నెలకు

# దయానందుడు - ఆర్యసమాజం

వేదాల్లోనే అన్నీ వున్నాయి. వేదేతరమైనవన్నీ తృణీకరించాలి. శ్రుతి ప్రమాణం వేదాలకు మాత్రమే వున్నది. కనుక వేదకాలంలోకి పోదాం – అంటూ 19వ శతాబ్దంలో దయానంద బయలుదేరాడు. ఆర్యసమాజ్‌ను స్థాపించాడు. క్రైస్తవులుగా, ముస్లింలుగా మారిన హిందువులను శుద్ధిచేసి మళ్ళీ హిందువులుగా మార్చే ప్రయత్నం చేశాడు. ఇంగ్లీషు చదువుల్ని, పాశ్చాత్య ఆలోచనా ధోరణులను కాదన్నాడు. ఉత్తర భారతంలో దయానంద్ బాగా పర్యటించాడు. విపరీతంగా ప్రచారం సాగించాడు. వేద ప్రమాణాన్ని నిలబెట్టడానికి సనాతన పండితులను ఎదుర్కొన్నాడు. ఆర్యసమాజ్ ప్రభావం జాతీయ భావాలుగల వారిపై ఎంతో పనిచేసింది. జనాన్ని వెనక్కు నడిపించింది.

భారతీయ తత్వశాస్త్రం, మతజ్ఞానం పరికిస్తే వేద ప్రమాణాలను కాదన్న హిందువులు అరుదు. బ్రహ్మసమాజ్‌లో కొందరు వేదం అపౌరుషేయం అనడాన్ని ప్రశ్నించారు. మిగిలిన వారంతా వేదాల్ని శిరసావహించారు. అయితే వేదాలకుతోడు ఉపనిషత్తులకు సైతం ప్రమాణాన్ని ఆపాదించారు. మరికొందరు గీతనుకూడా ప్రమాణంగా స్వీకరించారు. హిందువులకు దూరంగా జరిగిన జైనులు, బౌద్ధులు మాత్రం వేదాల్ని ఒప్పుకోలేదు. చార్వాకుడు స్పష్టంగా వేదాల్ని తృణీకరించాడు. షడ్దర్శనకారులందరూ వేద ప్రమాణాన్ని అంగీకరిస్తూనే, ఒకర్ని మరొకరు నిరసించి, పూర్వ పక్షం చేయడానికి ప్రయత్నించారు. మేం చెప్పేదే వేదాలకు అనుకూలంగా వున్నదని రుజువు చేయడానికి తర్కాన్ని ప్రయోగించారు.

దయానందుడు బయలుదేరేనాటికి భారతదేశం విదేశీ పాలకులందరినీ చవిచూసింది. ముస్లింపాలన అంతమై ఇంగ్లీషువారి పాలన స్థిరపడింది. బ్రిటిష్‌వారు దేశీయుల మతం, సాంఘిక ఆచారాల జోలికి పోరాదని అధికార విధానంగా భావించారు. కాని ఇంగ్లీషు విద్యల ప్రభావంతో ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, పునర్వికాసం మొదలైన భావాలు పరిమితంగా ప్రభావితం చేశాయి. యూరప్‌నుండి వచ్చి మిషనరీలు మారుమూల గ్రామాలకు సైతం వెళ్ళి మతమార్పిడులు చేశారు.

క్రైస్తవులుగా మారినవారిలో ఎక్కువమంది అంటరాని వారుండడం గమనించాలి. అక్కడక్కడా కొద్దిమంది శూద్రకులాలవారు, చెదురుమదురుగా అగ్రకులాల వారు క్రైస్తవులయ్యారు. బ్రహ్మసమాజికులపై క్రైస్తవ ఆలోచనా ప్రభావం బాగా వున్నది. వెనువెంటనే సనాతన పండితులు మతమార్పిడి నిరసిస్తూ, ఈసడిస్తూ పోయారు.

దేశంలో ముస్లింలుగా మారడం అప్పటికే యించిమించు పూర్తి అయింది. వందలాది సంవత్సరాల ముస్లిం పాలనలో యీ మార్పిడి జరిగిపోయింది. ఇందులోనూ తక్కువ కులాలనుండి ఎక్కువగా ఇస్లాంలోకి మారగా, పదవులు – హోదాలు ఇత్యాది కారణాల రీత్యా అగ్రకులాలలో కొందరు ముస్లింలుగా మారారు.

హిందువులలో తక్కువ కులాల వారిని నీచంగా చూడడం, అంటరాని వారిని పశువులుగా పరిగించడం శతాబ్దాలుగా వస్తున్నది. మత ధర్మశాస్త్రాలు యీ ధోరణిని సమర్థించాయి. అలాంటి హిందూ వ్యవస్థనుండి మతమార్పిడి జరిగింది. ఇది చారిత్రక వాస్తవం.

దయానందుడికి యీ విషయాలన్నీ తెలియక పోలేదు. అయినా హిందూ సమాజాన్ని పునీతంచేసి, కాపాడాలని కంకణం కట్టుకున్నాడు. ఆయన ప్రభావం దృష్ట్యా ముందుగా ఆయన జీవిత విశేషాలు తెలుసుకుందాం.

సన్యాసులందరివలె దయానందుడి అసలుపేరు మూలశంకరుడు. ఇతడి తండ్రి తివారి. తల్లి అమృతాబెన్. వారు శివభక్తులు. గుజరాత్ రాష్ట్రంలో కర్షన్ జిలాల్‌కు చెందినవారు. కుటుంబమంతా మత సంస్కృతి సంప్రదాయాలతో, భక్తి ప్రవత్తులతో నిండివుండేది. 1824 లో మూలశంకరుడు పుట్టాడు.సంస్కృతం చదివాడు. ఇంగ్లీషు జోలికి పోలేదు. మూలశంకరుడికి ఆప్తులు, సన్నిహితులు, చనువుగలవారు అతడి సోదరి, అతడిమామ. వారిరువురూ చనిపేవడంతో అతడు మానసికంగా వికలత చెందాడు. ఇంట్లో సంప్రదాయాల బరువు, బాధ్యతలు సనాతన ఆచార వ్యవహారాలు చాలా హెచ్చు. ఉపవాసాలూ అంతే. అలాంటి ఒక సందర్భంలోనే మూలశంకరుడికి విగ్రహాల ప్రభావంపై అపనమ్మకం ఏర్పడింది. శివలింగంపై ఎలుకులు తిరగడం చూచి అలాంటి విగ్రహానికి విలువ ఏమిటని చేస్తున్న ఉపవాసం కాస్తా మూలశంకరుడు విరమించాడని ప్రతీతి. తల్లిదండ్రులకు ఈ విషయమై కోపం కూడా వచ్చిందట. అలా ఆలోచించిన మూలశంకరుడు తన ఆలోచనను తార్కికంగా విస్తరిస్తే ఎంతో ప్రయోజనం చేకూరేది. ఆ తరువాత మూలశంకరుడు గుజరాత్‌లోని కౌపియాలో మత విజ్ఞానం

# అనిబిసెంట్ – దివ్యజ్ఞాన సమాజం

భారతదేశంలో పునర్వికాసం రాకపోగా, మనల్ని అతివేగంగా వెనక్కు తీసుకెళ్ళే సమాజాలు విజృభించి పనిచేశాయి. అందులో దివ్యజ్ఞాన సమాజం ఆరితేరింది.

విదేశాలలో పుట్టిన దివ్యజ్ఞాన సమాజం, మనదేశంలో ప్రవేశించి పాదుకపోయింది. దీని స్థాపకులు బ్లావట్స్కీ అనే రష్యన్ స్త్రీ, ఆల్కాట్ అనే అమెరికన్ 1875 నవంబరు 17న అమెరికాలో దివ్యజ్ఞాన సమాజానికి అంకురార్పణ చేశారు. ప్రకృతిలోనూ, మానవునిలోనూ బయలుపడని శక్తులు కనుగొనాలని వీరు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సమాజం వారికి బ్లావట్స్కీ రాసిన ది సీక్రెట్ డాక్ట్రిన్ అనే గ్రంథం మూలాధారం. అనంత మూల స్వరూపమనేది భావానికీ, ఆలోచనకూ అందనిదని పేర్కొన్నారు. విశ్వంలో మార్పులన్నీ దైవలీలలుగా చెప్పారు.

ఆత్మలు, పునర్జన్మలు, కర్మలలో వీరికి నమ్మకం వున్నది. రుజువుకు నిలబడని దివ్యజ్ఞాన సమాజం వారి రచనలు కొందరిని ఆకర్షించాయి. ఈ రహస్యాలనేవి మీకెలా తెలుసు అని అడిగితే, ద్వియజ్ఞానంవారు తెల్ల ముఖం వేస్తారు.

రష్యన్ యువతిగా బ్లావట్స్కీ 17 సంవత్సరాల ప్రాయంలోనే తనకంటే ఎంతో ఎక్కువ వయస్సుగల వ్యక్తిని పెళ్ళాడింది. కాని, కొన్ని మాసాలకే అతడిని వదిలేసింది. ఆ చేదు అనుభవం తరువాత, ప్రపంచ పర్యటన జరిపింది.

1831 లో బ్లావట్స్కీ రష్యాలో పుట్టి 1875 లో అమెరికా చేరి దివ్యజ్ఞాన సమాజాన్ని స్థాపించింది. ఆ సమాజ కార్యదర్శినిగా ఇండియాలో ఆర్యసమాజ్ స్థాపకుడు దయానంద్‌కు ఉత్తరాలు రాసింది. తమ సమాజాన్ని ఆర్యసమాజ్‌లో విలీనం చేస్తామన్నారు. 1879లో భారతదేశం చేరుకుని, చెప్పిన ప్రకారం ఆర్యసమాజ్‌లో కలసిపోయారు కాని, ఆ కలయిక అట్టేకాలం సాగలేదు. అభిప్రాయ భేదాలురాగా, అతి త్వరలో విడిపోయారు. కల్నల్ ఆల్కాట్, మాడం బ్లావట్స్కీలు తమను క్రైస్తవ విరోధులుగా చిత్రించుకున్నారు. తరువాత బౌద్ధంలోకి మారారు. ఆర్యసమాజ్‌తో విడిపోయిన అనంతరం దేశంలో పర్యటించి, చివరకు మద్రాసులో అడయార్ కేంద్రంగా

దివ్యజ్ఞాన సమాజ స్థాపన చేశారు. సంస్కృతాన్ని పునరుద్ధరించాలని, ప్రాచీన మతం, తత్వం, కళలు తిరగదోడాలని ఉద్బోధించారు. హిందూ మత ధర్మాలు ఉన్నతమైన వన్నారు.

దివ్యజ్ఞాన సమాజం విదేశాలలో కొద్దిమంది చదువుకున్నవారిని ఆకట్టుకున్నది. అయితే దివ్యజ్ఞాన సమాజానికి బహుళ ప్రచారం రావడానికీ, అనేకమంది ఆకర్షితులు కావడానికి అనిబిసెంట్ కీలకపాత్ర వహించింది. ఈమె 1889లో బ్లావట్స్కీ గ్రంథం చదివి, సమ్మోహితురాలైంది. వారి సమాజంలో అదొక మలుపు. 1891లో బ్లావట్స్కీ మరణించింది. ఆ తరువాత అనిబిసెంట్ తిరుగులేని సమాజ నాయకురాలైంది. కనుక అనిబిసెంట్ గురించి కొంత విపులంగా తెలుసుకోవడం అవసరం.

అనిబిసెంట్ 1847 అక్టోబరు 15న పుట్టింది. ఐర్లండ్ విదేశీయురాలు, ప్రైవేట్ విద్యాభ్యాసం చేసింది. ఒక క్రైస్తవ మతాచార్యుడిని పెళ్ళిచేసుకున్నది. అతడితో సంతానం పొందింది. తొలి ఆకర్షణలకు గురిఅయ్యే ఉద్వేగిగా అనిబిసెంట్ జీవితమంతా ప్రవర్తించింది. 1873 నాటికి తన భర్తకు విడాకులిచ్చి వేసింది.

1874లో ఫ్రీథాట్ సొసైటీలో చేరి, ఛార్లస్‌బ్రాడ్లా ఉపన్యాసాలు విని, ఆకర్షితురాలైంది. అప్పటినుండి బ్రాడ్లాపట్ల విపరీత ఆకర్షణ పెంచుకొని, తానూ నాస్తికురాలుగా ప్రచారం చేసింది. హేతువాదిగా ఉపన్యాసాలు చేసింది. కుటుంబ నియంత్రణ ప్రచారం మొదలుపెట్టింది.

బెర్నడ్ షా ప్రభావంతో ఫేబియన్ సోషలిస్ట్ అయింది. ఎవరి ప్రభావంలో వుంటే ఆ భావాలు భుజాన వేసుకొని ప్రచారం చేయడం ఆమెకు ఆనవాయితీ అయింది. భావాలు బాగా అవగాహన చేసుకొని, నచ్చి, ప్రచారం సాగించడం వేరు. తాత్కాలిక ఆకర్షణలకు, వ్యక్తుల సమ్మోహనాలకు లోబడి ప్రచారం సాగించడం వేరు. ఎత్తు వారి చేతిబిడ్డవలె అనిబిసెంట్ ప్రవర్తించింది. బ్రాడ్లా తొలి ఉపన్యాసం విని, తానూ నా స్తికురాలినే అంటూ సభలలో పాల్గొన్నది. ఇంగ్లండ్‌లో పర్యటించి నా స్తికత్వం ప్రచారం చేసింది. దేవుని రుజువుకై చెబుతున్న సాక్ష్యాధారాలు బలంగానూ, నమ్మదగినవిగానూ లేవని ఆమె తన స్వీయ చరిత్రలో పేర్కొన్నది. 1875 నుండి యీ ప్రచారంలో పాల్గొన్న అనిబిసెంట్ నేషనల్ సెక్యులర్ సొసైటీకి ఉపాధ్యక్షురాలైంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

[http://kinige.com/book/Manadesamlo+Punarvikasam+Rada](http://kinige.com/book/Manadesamlo+Punarvikasam+Rada)

* * *